విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
శుక్రవారం 23 జనవరి 2026

# ఐసిడిఎస్ లో తనిఖీ నాదే.. పరివేషణ నాదే.. అంతా నా ఇష్టం..?

- అంగన్వాడీలో కార్యకర్తగా అడుగు సూపర్వైజర్ గా ఇష్టరాజ్యం
- ఉన్నతాధికారులను సైతం మేనేజ్ చేయగల శక్తి, సామర్థ్యం
- అంగన్వాడీ కార్యకర్తలే మండల అధికారులుగా గ్రీవెన్స్ కు హాజరు




కూడేరు ,జనవరి 22 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం సెక్టర్ పరిధిలో కూడేరు ఐసిడిఎస్ లో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మండల సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తగా అడుగుపెట్టి సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తూ "అంతా నా ఇష్టం అడిగేది ఎవరు...?.. అన్నట్టుగా" ఐసిడిఎస్ లోని అవినీతి అక్రమాలను బహిర్గితం కాకుండా ఆయా సెంటర్ల కార్యకర్తలు, ఆయాలతో చేతులు తడుపుకుంటు తనిఖీ పర్యవేక్షణ సమాచారాన్ని తొక్కి పెడుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది, సమాచారం మేరకు ఎవరైనా ఉన్నతాధికారులు.. ఐసిడిఎస్ కు సంబంధించిన నివేదికను అడిగితే ఉన్నత అధికారులుకు సైతం మేనేజ్ చేయగల శక్తి సామర్థ్యంగా ఎదిగారు. కూడేరు మండలంలోని దాదాపు 45 సెంటర్లు ఉండగా ఆ సెంటర్లో తనిఖీ పరివేక్షణ బాధ్యత ఆ మండల సూపర్వైజర్ దే.... కానీ తనిఖీ పరివేక్షణ పేరును అవినీతి అక్రమాలకు వాడుకుంటున్నట్లు తెలుస్తోంది. లాభాపేక్షతో కొన్ని సెంటర్ల పర్యవేక్షణ బాధ్యతను నెత్తిన మోస్తూ, ఇప్పటికే కొన్ని సెంటర్లుకు అంగన్వాడీ టీచర్లు విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం అన్న విషయం ఒక ప్రక్క అయితే, విధులకు మధ్యలో ఉన్నట్లు ఉండి దుమ్మాకొట్టి మధ్యాహ్నం 3 గంటల లోపే విధులు నుండి నిష్క్రమించడం తెలుసుకున్న మండల సూపర్వైజర్ ఆ సెంటర్ల వద్ద అంగట్లో కాయకూరల బేరం పెట్టి....అంగన్వాడీ టీచర్లకు నేను ఒక మండల అధికారిని నేను చెప్పినట్టే విధులు నిర్వహించాలని... లేకుంటే మీకు మెమో జారీ చేస్తా... లేదంటే విధి నిర్వహణలో చెప్పినట్లు వినుకుంటే ఉరవకొండ ఐసిడిఎస్ సెక్టార్ డైరెక్టర్ నుండి మీకు మెమో జారీ చేయిస్తానని చెప్పి అంగన్వాడి కార్యకర్తలను ఆయాల ను భయభ్రాంతులకు గురి చేస్తూ తనిఖీ పరివేక్షణ లేకుండా ఉండాలంటే... కాస్త, కొద్దో అడపో, దడపో చేతులు తడపాలంటూ కొన్ని సెంటర్ల వద్ద తనిఖీ పర్యవేక్షణ పేరుతో అక్రమాలకు పాల్పడినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. మండల సూపర్వైజర్ తనిఖీ పరివేక్షణ పేరుతో మండల సూపర్వైజర్ జల్లిపల్లి పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్త దగ్గర ఫోన్ పే ద్వారా నగదు 3000 రూపాయలను బదిలీ చేయించుకున్నట్లు తెలుస్తోంది.కూడేరు మండలం పరిధిలో సెక్టర్ 1 సెక్టర్ 2 లో గాను మొత్తం 48 అంగన్వాడి కేంద్రాలు మినీ అంగన్వాడీలు ఉన్నాయి.

అందులోగాను కూడేరు మండలం అంతా ఒక సూపర్వైజర్ గా పనిచేయడంతో ఆ సూపర్వైజర్ ఆడిందే... ఆటా పాడిందే... పాటగా మారిపోయింది. ఈ వ్యవహారంపై గత నెలలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జరిగినా సర్వసభ్య సమావేశంలో సభాధ్యక్షులు నిలదీసినట్లు కూడా తెలుస్తోంది. అయితే గొటుకూరు, కమ్మూరు, జల్లిపల్లి, కడదరకుంట, కూడేరు, నారాయణపురం, అరవకూరు గ్రామాలలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలపైన ఈ మధ్యకాలంలో సూపర్వైజర్ ఎనలేని ప్రేమ చూపిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తుంది. ఎందుకంటే కార్యకర్తలు, ఆయాలకు కూడా సూపర్వైజర్ అంటే అంతే ప్రేమ మక్కువ, విషయం ఏమిటంటే మండల సూపర్వైజర్ తనిఖీ పరివేక్షణ లేకున్నందున వాటికి ప్రతిఫలంగా ఆ సెంటర్ల అదే అవినీతి అక్రమాల అభిమానాన్ని డబ్బు రూపంలో ఎరవేసి చూపిస్తుంటారని, అందుకనే ఆ అంగన్వాడీ కార్యకర్తల మీద సూపర్వైజర్ చాలా ప్రేమ చూపిస్తుందని బహిరంగంగా ఒకరికి ఒకరు గుసగుసలాడుతున్నట్లు ఆ నోట ఈ నోట వినిపిస్తున్నట్లు సమాచారం,కాగా సూపర్వైజర్ విధి నిర్వహణ పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఆయా అంగన్వాడి కేంద్రాల వారు ఎవరైనా....పై అధికారులకు సమాచారాన్ని ఇస్తే కింద పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలను బెదిరించడం నేను ఒక దళిత ఆమెను దళిత సంఘాల వాళ్లంతా నాకు మద్దతుగా ఉన్నారు. అని చెప్పి అంగన్వాడీ కార్యకర్తల , ఆయాలను, బెదిరిస్తూ అవినీతికి, వసుళ్లకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం, అయితే మండల సూపర్వైజర్ కు మాటలు వినని అంగన్వాడి కేంద్రాలకు వెళ్లడం, తనిఖీ చేయడం అనేది సూపర్వైజర్ కు ఒక వరంగా మారింది. కాగా ఎం ఎం హళ్లి మినీ అంగన్వాడి సెంటర్ లో గత ఆరు నెలల నుంచి ఏ సిడిపిఓ, ఫుడ్ రికార్డులు తనిఖీ చేసి రికార్డులు సరిగా రాయడం లేదని అక్కడ పనిచేస్తున్న అంగనవాడి కార్యకర్తను మందలించడం, సోగాస్ నోటీస్ జారీ చేసినప్పటికీ సూపర్వైజర్ ఎంఎం హళ్లి మెయిన్ అంగన్వాడి కేంద్రానికి మాత్రం తనిఖీకి వెళ్లకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయంపై... అప్పుడున్నటువంటి ఏ సిడిపిఓ మందలించినట్లు విశ్వనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

అక్టోబర్ నెల మాసంలో కొర్రకోడు సంబంధించిన కార్యకర్తలు ఆరోగ్యం పరిస్థితి బాగలేక ఉంటే ఆఫీస్ మీటింగ్ ఉందని సెలువు ఇవ్వకుండా ఆమెను ప్రలోభాలు పెట్టి మాట వినుకున్నందుకు ఆఫీస్ చుట్టూ తిప్పుకున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా

ప్రతి సోమవారము కూడేరు మండల రెవెన్యూ ఆఫీసులో గ్రీవెన్స్ డే జరుగుతుంది. ప్రతి మండల అధికారులు సోమవారం రోజున గ్రీవెన్స్ దేకు హాజరు కావాల్సి ఉంటుంది. సోమవారం రోజు జరిగిన గ్రీవెన్స్ డే లో ఐసిడిఎస్ కు సంబంధించిన సూపర్వైజర్ హాజరవ్వకుండా ఆమెకు బదులు అంగన్వాడి కార్యకర్తను గ్రీవెన్స్ లోకి పంపడంపై గ్రీవెన్స్ డే పర్యవేక్షణ అధికారులు గ్రీవెన్స్ కు హాజరు కాని విషయంపై ఉన్నత అధికారులు కు సమాచారాన్ని పంపినట్లు తెలుస్తోంది.. (గతంలో విధి నిర్వహణ పట్ల మరో కథనము బెలుగుప్ప స్టోరీతో మీ ముందు ఉంటుంది.)

## మండల విద్యాశాఖాధికారి-1,2, డి.ఇ.ఓ. మరియు ఆర్.జె.డి. వీరి నలుగురు మానసిక వేధింపులకు గురి చేస్తున్నారు

అనంతపురం, జనవరి 22 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు ప్రెస్ క్లబ్ నందు ఒక గవర్నమెంట్ యం. పి. పి. పాఠశాల నందు ఉపాధ్యాయ వృతి చేస్తున్న నరసింహులు తమకు జరిగిన అన్యాయం పత్రికాముంకగా తమ ఆవేదన తెలుపుతూ

నేను అనగా ఎన్.జి. నరసింహులు, గార్లదిన్నె మం॥ పాత కల్లూరుఎంపీపీ పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులుగా పని చేయుచున్నాను, నిజాయితిగా పని చేస్తున్న నన్ను ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా మరియు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డులు అందజేసింది, నాకు రావలసిన ఇంక్రిమెంట్స్, అరియర్స్, జిల్లా విద్యా శాఖ అధికారులకు సం॥రాల తరబడి వేడుకొన్న హై కోర్ట్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ... ఇబ్బందులకు గురిచేస్తూ డి. వెడుకొన్న ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వచ్చారు, విసిగి చెందిన నేను గోకవరం న్యాయస్థానం ఒక న్యాయస్థానం ను ఆశ్రయించడం జరిగింది. న్యాయస్థానం నుండి విద్యాశాఖ అధికారులకు నోటీసులు వెళ్ళడం జరిగింది. దీనిని జీర్ణించుకోలేని మండల విద్యాశాఖాధికారి-1,2, డి.ఇ.ఒ. మరియు ఆర్.జె.డి. వీరి నలుగురు కుమ్మక్కై నన్ను టార్గెట్ చేస్తు మాకే నోటీసులు పంపిస్తావా? అంటూ బెదిరింపులకు గురి చేస్తూ మానసిక వేధింపులకు గురి చేయడం జరిగింది, అంతేకాకుండా ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తింపు పొందిన నన్ను నిర్లక్ష్యపు ఉపాధ్యాయునిగా చిత్రీకరించారు. నన్ను కోర్టులో ఇరికించిన నరసింహులు అని టీచర్స్ గ్రూపులో పోస్టుచేసి నన్ను మరింత మనోవేధనకు గురి చేశారు.

ఎం.ఇ.ఒ.-2 గారు 14.07.2025న సి.ఆర్.పి.గోపాలయ్య ద్వారా నోటీసు ఇచ్చి 3రోజుల్లో 31 రికార్డులు సిద్ధంచేసి ఇవ్వాలని తెలియజేసి ఉద్దేశ్య పూర్వకంగా నా మీద వర్క్ (ఫైజర్ పెట్టడంతో టెన్షన్కు గురై నాకుమారుని సహాయంతో బ్యాంక్ స్టేట్మెంట్ వివరాల కోసం (పాస్బుక్ ప్రింటింగ్) గార్లదిన్నెకు పోయి తిరిగివస్తున్న సమయంలో 15.07.2025న హైవేపై ఎం.ఇ.ఒ.-1,2, ఇద్దరూ 12:02పీవీ ప్రాంతంలో కాపుకాచి దారికి అడ్డంగా వారి ద్విచక్ర వాహనాన్ని అడ్డుపెట్టి భూతులు తిడుతూ దాడి చేయడానికి




ప్రయత్నిస్తూ, మమ్ములను వెంబడిస్తూ వచ్చారు, మేము పాఠశాలకు వచ్చాక విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య మమ్ములను అవమాన పరుస్తు, హేళన చేస్తు, కత్తితో పొడుస్తాం అని భయభ్రాంతులకు గురి చేస్తు ప్రధానోపాధ్యాయుడు (సీనియర్ సిటిజన్) అని కూడా చూడకుండా నన్ను నాకుమారున్ని రెండు గంటలు తరగతి గదిలో ఎం.ఇ.ఒ. 1,2.ఇద్దరు కలసి నిర్భందించి అనంతరం నాపై అక్రమకేసు బనాయించారు, ఇంతటి దారుణానికి పాల్పడిన మండల విద్యాశాఖ అధికారులపై 04.12.2025 గార్లదిన్నె పి.యస్. లో ఫిర్యాదు చేయడమైంది, 08.12.2025న మాతో స్టేట్మెంట్ తీసుకొని అదేరోజు ఎస్.ఐ. గారికి తగిన ఆధారాలు మేము సమర్పించడమైనది.

ఫిర్యాదు చేసినా ఎస్.ఐ.గారు, సి.ఐ.గారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు, పిజిఆరఎస్. లో ఫిర్యాదు చేసినా పొంతన లేని కారణాలు చెప్పి ఫిర్యాదును క్లోజ్ చేస్తున్నారు. మా మీద దయవుంచి న్యాయం చేయాలని కోరుచున్నాను

## 24 గంటలలో హత్య కేసులో నిందితుడు అరెస్ట్... రిమాండ్

అనంతపురం, జనవరి 22 (అనంత ప్రభ)

అనంతపురంలోని అశోక్ నగర్కు చెందిన సయ్యద్ అల్లా బకాష్ (నిందితుడు) 20.01.2026 తేదీ సాయంత్రం తన వ్యక్తిగత పనిమీద స్థానిక మారుతి నగర్కు వెళ్లాడు. పని ముగించుకొని రాత్రి సుమారు 7.00 గంటల సమయంలో రామ్ నగర్ పార్క్ లైన్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్నాడు.

అదే సమయంలో అనంతపురంలోని కోవూరునగర్కు చెందిన మహమ్మద్ అతావుల్లా కూడా అక్కడ నడుచుకుంటూ వస్తుండగా, వారిద్దరి మధ్య మాటా మాటా పెరిగి వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో మహమ్మద్ అతావుల్లా తన తల్లిని దూషించాడనే కారణంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన అల్లా బకాష్ అతనిని చంపాలనే ఉద్దేశ్యంతో కొద్దిదూరం వెంబడించాడు. రామ్ నగర్ పార్క్ నాలుగు రోడ్ల కూడలిలో రాయి తీసుకొని మహమ్మద్ అతావుల్లా తల వెనుక భాగంపై బలంగా కొట్టాడు. దీంతో అతావుల్లాకు తీవ్ర రక్తగాయం అయ్యి అక్కడికక్కడే కూలిపోయాడు. అనంతరం నిందితుడు సంఘటనా స్థలం నుంచి పరారయ్యాడు.

చుట్టుపక్కల వారు 108 అంబులెన్స్కు సమాచారం ఇవ్వగా... గాయపడిన మహమ్మద్ అతావుల్లాను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్స పొందుతూ మహమ్మద్ అతావుల్లా 21 వ తేదీ ఉదయం మృతి చెందాడు. ఈ ఘటనపై అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో హత్య కేసు నమోదు చేశారు.




కేసును సీరియస్గా పరిగణించిన నాలుగో పట్టణ ఇన్స్పెక్టర్ ఎన్. జగదీష్ , సబ్ ఇన్స్పెక్టర్ కె. ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో స్థానిక రామ్ నగర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న శ్రీ అభయ అంజనేయ స్వామి ఆలయ ముఖద్వారం సమీపంలో నిందితుడు అల్లా బకాష్ను అరెస్ట్ చేసి గౌరవ కోర్టు ఉత్తర్వులు మేరకు రిమాండ్ తరలించారు.

## జిల్లాలో ఇటీవల మృతి చెందిన ఇద్దరు హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

అనంతపురం, జనవరి 22 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలో ఇటీవల వేర్వేరుగా అనారోగ్యంతో మృతి చెందిన ఇద్దరు హోంగార్డులకు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారు ఆర్థిక సాయం అందించారు. జిల్లాలో పని చేస్తున్న ఎం.పెద్దన్న , బాబా ఫక్రుద్దీన్ లు వేర్వేరుగా అనారోగ్య కారణాలతో చనిపోయారు. ఈ ఇద్దరి కుటుంబ సభ్యులకు చెరో 5,06,940/- ప్రకారం రూ.10,13,880/-ల చెక్కులు జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా అందజేశారు. ఈ డబ్బును వృథా చేసుకోకుండా పిల్లల/కుటుంబ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఎస్పీ గారు సూచించారు. ఉమ్మడి జిల్లా హోంగార్డులు తమ గౌరవ వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఇలా మృతిచెందిన సహచర హోంగార్డు కుటుంబాలకు అందజేయడం




అభినందనీయమని ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ ఎస్ ఐ జాఫర్, ఏ.ఆర్. ఆర్ ఎస్ ఐ లు నాగేశ్వరరావు, బాబా ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారి చొరవతో 20 కొత్త కరెంట్ స్తంభాలు

ఉరవకొండ, జనవరి 22 (అనంత ప్రభ)

ఉరవకొండ గ్రామం అంబేద్కర్ నగర్ లోని ఎస్సీ మాదిగ కాలనీ ఐదు లైన్లలో సంవత్సరాలుగా కొనసాగుతున్న కరెంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం జరిగింది.

అంబేద్కర్ నగర్ ఎస్సీ మాదిగ కాలనీలో కరెంట్ స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండటంతో, కరెంట్ తీగలు ఇండ్ల మీదకు, చాలా క్రిందకు వేలాడుతూ ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదంగా మారిన పరిస్థితి నెలకొని ఉంది. ఈ సమస్య గత 15 సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోకుండా కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ వచ్చింది. అయితే, ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారం చూపడమే లక్ష్యంగా పనిచేసే ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారు గత నవంబర్ నెలలో అంబేద్కర్ నగర్ ఎస్సీ మాదిగ కాలనీలో పర్యటించి, స్థానికుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు కరెంట్ వైర్లు ప్రమాదకరంగా ఉన్న విషయాన్ని వివరించగానే, మంత్రి గారు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కరెంట్ శాఖ ఏ.డి, డి.ఈ, ఏ.ఈ అధికారులను వెంటనే పిలిపించి, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి గారి ఆదేశాలను అమలు చేస్తూ, నిన్న మరియు ఈరోజు కరెంట్ శాఖ అధికారులు అంబేద్కర్ నగర్ ఎస్సీ మాదిగ కాలనీలో స్తంభానికి స్తంభానికి మధ్య కొత్త కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ విధంగా మొత్తం ఐదు లైన్లలో 20 కొత్త కరెంట్ స్తంభాలు నాటడం



జరిగింది. దీంతో కరెంట్ వైర్లు సురక్షిత ఎత్తులో అమర్చబడి, ప్రజల ప్రాణాలకు ఉన్న ప్రమాదం పూర్తిగా తొలగిపోయింది.

గత 15 సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోని సమస్యను, మాట ఇచ్చి రెండు నెలలు కూడా గడవకముందే పూర్తిగా పరిష్కరించి చూపినందుకు గాను, అంబేద్కర్ నగర్ ఎస్సీ మాదిగ కాలనీవాసులంతా ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ అన్నగారికి మరియు శ్రీ పయ్యావుల శ్రీనివాసులు అన్నగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యలే తమ రాజకీయ అజెండాగా ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి ఇది మరో నిదర్శనమని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలోస్థానిక వార్డు మెంబర్ రామాంజనేయులు,యం. వరప్రసాద్ (ఎస్సీ సెల్),ఎస్. మల్లికార్జున (బూత్ కన్వీనర్),కో-కన్వీనర్ చిన్నమాదుల రామకృష్ణ,తెలుగుదేశం పార్టీ నాయకులుయం. ఓబులేసు, యం. రవివర్మ, తోండ్లం రమేష్, యం. నాగరాజు,తిమ్మాపురం శ్రీనివాసులు,యం. ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

## మైనింగ్ పై ప్రజాభిప్రాయ సేకరణ



యాడికి, జనవరి 22 (అనంత ప్రభ)

యాడికి మండలం చందన గ్రామం లోని సర్వే నెంబరు 728 పి లో డోలమైట్ తవ్వకాలకు అనుమతి కావాలని మెస్సర్స్ మినరల్స్ వారు దరఖాస్తు చేసుకోగా, వాటిపై ప్రజాభిప్రాయాన్ని కోరుతూ సంబంధిత అధికారులు మైనింగ్ పై ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామస్తులు చాలా తక్కువ మంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న కొంతమంది మాట్లాడుతూ మైన్స్ నిర్వాహకులు గ్రామాల్లో త్రాగునీరు, రోడ్ల నిర్వహణ, వైద్యము మొదలైన గ్రామ అభివృద్ధికి సహకరిస్తే మాకు ఎటువంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి అధికారిని, యాడికి తహసిల్దార్ ప్రతాపరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నాం

## యాడికి మేజర్ పంచాయతీలో సిబ్బంది కొరతపై డీపీవోకు వినతి



యాడికి, జనవరి 22 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడుకి యాడికి టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాడికి మేజర్ పంచాయ-తీలో నెలకొన్న సమస్యలను తెలియజేశారు. యాడికి పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుల కొరతతో పాటు మేస్త్రి, జూనియర్ అసిస్టెంట్ లేని కారణంగా పలు పరిపాలనా మరియు పారిశుద్ధ్య సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన డీపీవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ సిబ్బంది కొరత వల్ల పంచాయతీ పనులు సజావుగా సాగడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన డీపీవో నాగరాజు నాయుడు యాడికి మేజర్ పంచాయతీలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జనవరి 22 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో వెన్నపూస రామాంజనేయులురెడ్డి 3వ వర్ధంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన జ్ఞాపకార్థంగా భార్య వెన్నపూస నాగ సునీత, కుమారుడు హరినాథ్ రెడ్డి, కుమార్తె తన్మయి కుటుంబ సభ్యులతో కలిసి ఆశ్రమంలోని నిరాశ్రయ వృద్ధులందరికీ భోజన సదుపాయం కల్పించారు. గతములో కూడా వెన్నపూస కుటుంబం వర్ధంతి నిమిత్తం రెండు సార్లు అగాపే వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. వారి సేవాభావాన్ని కొనియాడుతూ ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్‌తో పాటు ఆశ్రమంలోని వృద్ధులందరూ వెన్నపూస కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

## డంపింగ్ యార్డులను పరిశీలించిన డీపీఓ నాగరాజు నాయుడు



యాడికి, జనవరి 22 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు యాడికి, రాయలచెరువు గ్రామాలలోని డంపింగ్ యార్డులను గురువారము పరిశీలించారు. అనంతరం యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న సర్వేలను త్వరితగతిన పూర్తిచేయాలని, పారిశుద్ధ్య పనులు మరింత సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర రాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, రాయలచెరువు సర్పంచ్ తలారి అరుణతో పాటు సంబంధిత అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మర్యాదపూర్వకంగా కలిసిన ఎపి నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ



శింగనమల, జనవరి 22 (అనంత ప్రభ)

అనంతపురం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు అనంతపురం జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా నూతనంగా విచ్చేసిన సి. విష్ణు చరణ్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో పుల్లలరేవు లింగమయ్య, అనంతపురం పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు వెంకటప్ప తాడి మర్రి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

## జేఏసీ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కుంటిమద్ది మంద ఓబులేసు



అనంతపురం, జనవరి 22 (అనంత ప్రభ)

ఈరోజు అనంతపురం జిల్లా పారిశ్రామల అధికార కార్యాలయం నందు జేఏసీ ధర్నా కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు గారు పాల్గొని పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళిత గిరిజనులకు ఇతర కులాలకు చిన్న చిన్న పారిశ్రమలు చేస్తూ పేపర్లకు టీవీలకు పెద్దపెద్ద విచ్చేస్తున్నట్లు చూపిస్తున్న కూటమి ప్రభుత్వం ఏ దళితులకు న్యాయం జరిగిందో చెప్పాలని సబ్సిడీ ఎంతమంది కన్నుల్లో చెప్పాలని అదేవిధంగా రాష్ట్రంలో పారిశ్రామిక మంత్రిగారు టీజీ భరత్ గారు సబ్సిడీ మొత్తం కోట్ల రూపాయలు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పవన్ కళ్యాణ్ గారు కూటమి ప్రభుత్వం గుర్తించాలని లేని పక్షాన జెఎసి ఆధ్వర్యంలో చిన్నచిన్న పరిశ్రమలకు సంబంధించిన ఎస్సీ ఎస్టీ బీసీలను సబ్సిడీ అందని లబ్ధిదారులను కలుపుకొని జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయం ముట్టడిస్తామని మంద ఓబులేసు గారు ప్రభుత్వం పై డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ సాకే హరి నాగరాజు విశ్వనాథ్ రామకృష్ణ చింతల్ రాయుడు ఆంజనేయులు సూర్యనారాయణ ఈశ్వరయ్య కుల్లాయప్ప నారాయణస్వామి అంజి తదితరులు పాల్గొన్నారు

## మానవత్వాన్ని చాటుతున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి, జనవరి 22 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన పల్లా నరసింహకు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు స్వచ్ఛందంగా అంత్యక్రియలు నిర్వహించిన్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి బండారు బాలకృష్ణ తెలిపారు. వివరాల మేరకు, నారాయణస్వామి కాలనీలో నివసిస్తున్న పల్లా నరసింహ సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. అయితే అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు లేకపోవడం, ఆర్థిక ఇబ్బందుల కారణంగా రెండు రోజుల పాటు మృతదేహం ఇంటిలోనే ఉండిపోయింది. ఈ విషయం తెలుసుకున్న యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు వెంటనే మృతుడి ఇంటికి చేరుకొని, అవసరమైన ఏర్పాట్లు చేసి అంత్యక్రియలను పూర్తి చేశారు. ఆపద్బాంధవుల్లా వచ్చి సహాయం చేసిన ఫౌండేషన్ సభ్యులకు నరసింహ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చట్టా కుమార్ అనే వ్యక్తి ఫౌండేషన్ సేవల పట్ల ప్రేరణ పొంది, ఈరోజు నుంచి తాను కూడా సంస్థ సేవల్లో భాగస్వామి అవుతానని ప్రకటించినట్లు బండారు బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, చందగాని ధ్రువ నారాయణ, చింతా నరసింహ, సాయివరపు నాగరాజు, బోయ అశోక్, టీ లక్ష్మీకాంతమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం -- నూతన బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్



ఉరవకొండ, జనవరి 22 (అనంత ప్రభ)

ఉరవకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఒంటిమిద్దె హైవే వద్ద అకస్మాత్తుగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్సు ఎందుకు ఆగిందని ప్రయాణికులు కండక్టర్, డ్రైవర్‌లను ప్రశ్నించగా, సరైన మరమ్మతులు లేకపోవడం వల్లే బస్సు మధ్యలోనే చెడిపోయిందని వారు తెలిపారు.

మధ్యాహ్న భోజన సమయానికి ఉరవకొండ నుంచి కళ్యాణదుర్గానికి వెళ్లాల్సిన ప్రయాణికులు ఈ ఘటనతో ఆందోళనకు గురయ్యారు. పాతబడిన ఆర్టీసీ బస్సులు తరచూ మధ్యలోనే చెడిపోతుండటంతో ప్రయాణాలు ప్రయాణికులకు తలనొప్పిగా మారుతున్నాయని వారు వాపోయారు.

సరైన నిర్వహణ లేకుండా కాలం చెల్లిన బస్సులను నడపడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కండక్టర్, డ్రైవర్ లేదా అధికారుల నిర్లక్ష్యమే ఇలాంటి పరిస్థితులకు కారణమని విమర్శించారు.

ఈ తరహా పాత బస్సులను వెంటనే తొలగించి, వాటి స్థానంలో నూతన బస్సులను ఏర్పాటు చేసి ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలు అందించాలని ఉరవకొండ డిపో మేనేజర్‌ను ప్రయాణికులు డిమాండ్ చేశారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే ఎటువంటి వారినైనా ఉపేక్షించేది లేదు



శింగనమల, జనవరి 22 (అనంత ప్రభ)

అక్రమ ఇసుక రవాణాకు ఉపయోగిస్తున్న హిటాచి సీజ్ చేసిన అధికారులు

శింగనమల మండలం తరిమెల గ్రామ సమీపంలోని పెన్నా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో అనంతపురం జిల్లా కలెక్టర్ ,అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ ఆదేశాల మేరకు ఇసుక తరలిస్తున్న ప్రదేశంపై దాడులు నిర్వహించగా ఇసుక తరలిస్తున్న వాహనాలు పారిపోవడంతో అక్కడ ఉన్న హిటాచ్ ని సీజ్ చేసి శింగనమల పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు శింగనమల సిఐ కౌలుట్లయ్య, ఎస్సై విజయ్ విజయ్ కుమార్, అనంతపురం తాడిపత్రి మైన్స్ అండ్ జియాలజీ శాఖ అధికారులు ఆదినారాయణ,ఓబుల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శింగనమల మండలంలో ఎక్కడ నుంచి అయినా అక్రమంగా ఇసుక తరలిపోతుంటే తమకు సమాచారం అందించాలని ప్రజలు రైతులు సమాచారం అందిస్తే తాము కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.

## రబీ సాగుకు ఇబ్బందులు లేకుండా పీఏబీఆర్ కుడికాలువ ద్వారా చెరువులకు పూర్తి స్థాయిలో నీటి విడుదల



ధర్మవరం, జనవరి 22 (అనంత ప్రభ)

సాగు నీటి దృష్ట్యా ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నీటి విడుదలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, కనగానపల్లి, కూడేరు మండలాల్లోని మొత్తం 42 చెరువులకు నీరు అందించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగా చివరి చెరువుకు ముందుగా నీరు చేరేలా, మొదటి చెరువులకు అనంతరం విడుదల చేయాలన్న స్పష్టమైన సూచనలు చేశారు. పీఏబీఆర్ వద్ద నుంచి సుమారు 114 కిలోమీటర్ల మేర నీరు ప్రవహిస్తే తప్ప చివరి చెరువుకు చేరదన్న వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని, నీటి విడుదలను జాగ్రత్తగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. కాలువకు ఎక్కడా గండ్లు వే-యకుండా హెచ్చరికలు జారీ చేయాలని, అలాగే నీటి చౌర్యం జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. పీఏబీఆర్ కుడికాలువ వెంట పోలీసుల ద్వారా గస్తీ నిర్వహించడంతో పాటు, కాలువ నిర్వహణను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లోని చెరువులను ముందుగానే నింపడం ప్రథమ ధ్యేయంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ అంశాలపై అనంతపురం జిల్లా కలెక్టర్, అనంతపురం జిల్లా ఎస్పీ, ఎస్ఈ హెచ్చెల్సీ, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి గారు విస్తృతంగా చర్చించారు. నీటి వనరుల అందుబాటు, పంపిణీ విధానం, కాలువ నిర్వహణ, భద్రత వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు నీటిపా-రుదల అధికారులు పీఏబీఆర్ కుడికాలువ వెంట పరిశీలనలు చేపట్టి పీఏబీఆర్ డ్యాం వరకు క్షేత్ర-స్థాయిలో పర్యటన నిర్వహించారు. ఈ పరిశీలనలో ఎస్ఈ హెచ్చెల్సీ సుధాకర్, ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రాధాకృష్ణ, ఏ.ఈ శివ శంకర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న అన్ని చెరువులను నింపే దిశగా పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం రైతుల సాగునీటి అవసరాలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, ప్రతి పంట సాగు విజయవంతం అయ్యేలా అన్ని చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు, డీ.చెర్లోపల్లి నారాయణస్వామి, వెంకటేష్ చౌదరి, వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## నేడు మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకకు పెద్ద ఎత్తున తరలి రండి, మండల కన్వీనర్



ఆత్మకూరు, జనవరి 22 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద 23-1-2026 వ తేదీన శుక్రవారం రోజున మన ఐటీ, విద్యా శాఖ మంత్రి కేంద్ర పార్టీ ప్రధాన కార్యదర్శి యువగలం సృష్టి కర్త నారా లోకేష్ బాబు, పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో పుట్టినరోజు జరుపుకోవాలి. గ్రామ కమిటీ అధ్యక్షులు మీ గ్రామంలో నీ నాయకులు, కార్యకర్తలను కలుపు కొని జరపాలి (మై టీడీపీ యాప్ లో) ఒక్క ఫోటో మ్యాటర్ పెట్టండి, మరి మండల గ్రూప్ లో కూడా ఫోటోలు పెట్టాలి.కనుక ప్రతి గ్రామంలో ను జరుపుకోవాలి. ఆత్మకూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కు మండల నాయకులు, క్లస్టర్ ఇంచార్జీ లు, యూనిట్ ఇంచార్జీ లు, కార్యకర్తలు హాజరై పుట్టినరోజు జరుపు కోవాలి, కావున ప్రతి ఒక్కరు శుక్రవారం ఉదయం 9గంటలకు ఆత్మకూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చి పుట్టినరోజు వేడుకలు పాల్గొనాలని తెదేపా మండల కన్వీనర్ బోయ గంతు శ్రీనివాసులు తెలియజేశారు.

## నేడు మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకకు తరలి రండి,జయ ప్రకాష్ గౌడ్



కూడేరు, జనవరి 22 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని జాతీయ రహదారి కలగళ్ల రోడ్డు కు ఎదురుగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ జెండాకట్ట వద్ద 23-1-2026 వ తేదీన శుక్రవారం రోజున ఐటీ, విద్యా శాఖ మంత్రి కేంద్ర పార్టీ ప్రధాన కార్యదర్శి యువగలం సృష్టి కర్త నారా లోకేష్ బాబు, పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో పుట్టినరోజు జరుపుకోవాలి. గ్రామ కమిటీ అధ్యక్షులు మీ గ్రామంలో నీ నాయకులు, కార్యకర్తలను కలుపు కొని జరపాలి.(మై టీడీపీ యాప్) లో ఒక్క ఫోటో మ్యాటర్ పెట్టండి, మరి మండల గ్రూప్ లో కూడా ఫోటోలు పెట్టాలి.కనుక ప్రతి గ్రామంలో ను జరుపుకోవాలి. కూడేరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జండా కట్ట వద్ద తెదేపా మండల నాయకులు, క్లస్టర్ ఇంచార్జీ లు, యూనిట్ ఇంచార్జీ లు, కార్యకర్తలు శుక్రవారం ఉదయం 9గంటలకు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జెండా కట్ట వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చి పుట్టినరోజు వేడుకలు పాల్గొనాలని మనవి.

## చురుకుగా సాగుతున్న త్రాగునీరు పైప్‌లైన్ పనులు



ఉరవకొండ, జనవరి 22 (అనంత ప్రభ)

విడపనకల్లు మండలం పెంచలపాడు గ్రామంలో ఇంటింటికి త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన కొళాయి పైపులైన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టడం జరిగింది. మన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారి చొరవతో, అలాగే శ్రీ పయ్యావుల శ్రీనివాసులు గారి సహకారంతో ఈ త్రాగునీరు పథకాన్ని గ్రామంలో అమలు చేస్తున్నారు. ఇప్పటికే పైపులైన్ ఏర్పాటు పనులు చురుకుగా సాగుతూ, త్వరలోనే ప్రతి ఇంటికి కొళాయి ద్వారా త్రాగునీరు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏళ్ల తరబడి త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు పడిన గ్రామ ప్రజలు, ఈ పనులు ప్రారంభం కావడంతో ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల మౌలిక అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ పథకం గ్రామానికి ఎంతో ఉపయోగకరంగా మారుతుందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ నల్లప్ప ను పరామర్శించిన శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు



శింగనమల, జనవరి 22 (అనంత ప్రభ)

జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి అనిల్ యాదవ్ తండ్రి పెద్ద మాట్లగొంది మాజీ సర్పంచ్ నల్లప్ప ను సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ లో పరామర్శించిన శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు

ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకుడు దాసరి గంగాధర్, టీ యన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశు రామ్,జిల్లా టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరశురామ్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి, ఆకులేడు ఎక్స ఎంపీటీసీ మల్లికార్జున,యూనిట్ ఇంచార్జ్ దండు ప్రకాష్ రంగస్వామి, చిన్న జలలాపురం ఫీల్డ్ అసిస్టెంట్ బడా దాసరి సుధాకర్,చింతమేకల పల్లి రాందాస్, భాస్కర్ పాల్గొన్నారు.

## ముంబై హాజీ అలీ దర్గా చక్కర చదివింపులు ఫాతిహా చేయించిన కోడేగంటి నబి రసూల్



శింగనమల, జనవరి 22 (అనంత ప్రభ)

మహారాష్ట్రలోని ముంబై నగరంలో లక్ష్మీ నగర్ లక్ష్మీ మందిరం రోడ్డు ముంబై నగరంలో హాజరత్ హాజీ అలీ దర్గా ముంబై నగరం సముద్రంలో ఎంతో పవిత్రమైన వెలిసిన హిందూ ముస్లిం భక్తులకు కోరుకున్న ముక్కులు తీర్చే దైవం అల్లాసముద్రంలో ఎంతో పవిత్రమైన వెలిసిన హజరత్ హాజీ అలీ దర్గాలో మధ్యాహ్నం 1,30 గంటలకు చక్కర చదివింపులు ఫాతిహా చేయించిన నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం గౌరవ అధ్యక్షులు సమాచార హక్కు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కోడేగంటి నబి రసూల్







# మలబద్ధకంతో ముప్పుతిప్పలు పడుతున్నారా? ఈ ఆయుర్వేద చిట్కాలు పాటించండి

## త్రిఫల చూర్ణం

మలబద్ధకం నుంచి ఉపశమనాన్ని కలిగించే అత్యంత ప్రభావవంతమైన ఆయుర్వేద నివారణల్లో త్రిఫల చూర్ణం ఒకటి. వేడి నీటిలో దీన్ని కలుపుకుని త్రిఫల టీని తయారుచేసుకోవచ్చు. అర టీ స్పూన్ ధనియాలు, పావు టీ స్పూన్ యాలకులు పొడి చేసుకుని త్రిఫల చూర్ణంతో పాటు ఒక గ్లాసు నీటిలో కలుపుకుని తాగొచ్చు. పేగు కదలికలు బాగుండేలా చేస్తుంది.

వేయించిన సోంపు గింజలు

ఒక గ్లాసు గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ వేయించిన లేదా పొడి చేసిన సోంపు గింజలు కలపాలి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్ లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.

## బేల్ పండు గుజ్జు

వెలగక్కాయని బేల్ పండు అని కూడా పిలుస్తారు. ఇది మలబద్ధకం సమస్యని నివారిస్తుంది. సాయంత్రం భోజనానికి ముందు అరకప్పు బేల్ పండు గుజ్జు, ఒక టీ స్పూన్ బెల్లం కలిపి తినాలి. బేల్ రసంలో కొద్దిగా చింతపండు నీళ్ళు, బెల్లం కలిపి షర్బత్ లాగా చేసుకుని తీసుకోవచ్చు. డయాబెటిక్ బాధితులైతే ఈ పండు తినే ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. ఇది ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. ఎందుకంటే కడుపుని మరింత ఇబ్బంది పెడుతుంది.

# డయాబెటిస్ ఉన్నవారు పరగడుపున ఖాళీ పొట్టతో తినాల్సిన ఫుడ్స్ ఇవే




రోజంతా శరీరం ఉత్తేజంగా పని చేయాలంటే పరగడుపున తినే ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు అల్పాహారం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. వారు పొట్ట నిండడమే కాదు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలో నెమ్మదిగా విడుదల చేసే ఆహారాలను ఎంపిక చేసుకోవాలి. అల్పాహారంలో షుగర్ స్థాయిలను అధికంగా చేసే ఫుడ్ ను తింటే రోజంతా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మధుమేహం ఉన్నవారు ఉదయానే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అధికంగా కలిగి ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మన కాలేయం అదనపు గ్లూకోజ్‌ని ఉత్పత్తి చేస్తుంది. మీకు దాహంగా అనిపించినా, అతిగా మూత్ర విసర్జన చేసినా, ఉదయాన్నే చూపు మందగించినట్టు అనిపించినా... మీ రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నట్టు లెక్క. కాబట్టి ఆహార పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పరగడుపునే తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే.

1. ఉదయాన పరగడుపున ఒక స్పూను ఆవు నెయ్యిలో చిటికెడు పసుపు పొడి కలుపుకొని తినేయాలి. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా రోజంతా కాపాడడంలో ముందుంటుంది. అలాగే తీపి పదార్థాలు తినాలన్న కోరికలను కూడా నియంత్రిస్తుంది. నెయ్యి పొట్ట నిండిన భావనను పెంచితే, పసుపు శరీరంలో ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది.

2. ఒక టేబుల్ స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ తాగిన మంచిదే. లేదా ఒక స్పూన్ ఉసిరి రసం తాగిన ఉత్తమమే. ఇది లేకుంటే గ్లాసు నీటిలో నిమ్మరసం కలిపి పరగడుపున తాగేయండి. ఈ ద్రావకాలు శరీరంపై ఆల్కలైజింగ్ ప్రభావాన్ని చూపిస్తాయి. శరీరాన్ని ఆల్కలీన్‌గా ఉంచడానికి ఈ ద్రవ పదార్థాలను ఎంచుకోవచ్చు.

3. దాల్చిన చెక్క వల్ల మధుమేహలుకు ఎంతో ఉపయోగం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే ఒక మసాలా. రోజంతా రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది. దాల్చిన చెక్కతో టీ చేసుకుని తాగితే మంచిది.

4. మెంతి నీరు మధుమేహలకు నిజంగానే సూపర్ ఫుడ్. దీన్ని తీసుకోవడం వల్ల శరీరం కార్బోహైడ్రేట్లను శోషించుకోకుండా కాపాడుతుంది. ఒక టీ స్పూన్ మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం లేచాక ఆ నీటిని తాగేయాలి. ఆ గింజలను కూడా నమిలి మింగేయాలి. ఇలా నెల రోజులు చేస్తే చాలు పూర్తిగా అదుపులోకి వచ్చేస్తుంది.

# వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం



మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

%ఒత్తిడి

మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి

బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.

నిద్ర కోసం

నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి

బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.

అలసట తగ్గి...

బాడీ మసాజ్‌లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

# డ్రైఫ్రూట్స్ చిక్కీ ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి

**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు - పదిహేను**
**జీడిపప్పులు - పది, పిస్తా పప్పులు - పది**
**గుమ్మడి గింజలు - మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు - పది**
**నువ్వులు - నాలుగు స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు**
**నీళ్లు - సరిపడా, నెయ్యి - ఒక చెంచా**

కావాల్సిన పదార్థాలు

1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.

చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.



# మిగిలిన ఉప్మాతో టేస్టీగా బోండాలు, పిల్లలకు నచ్చేస్తాయి

ఇంట్లో ఉప్మా చేస్తే చాలా వరకు మిగిలిపోతుంది. కారణం ఎక్కువమందికి నచ్చకపోవడమే.అలా ఉప్మా మిగిలిపోయినప్పుడు పడేయకుండా బోండాలు చేసుకుని తింటే బావుంటాయి. పిల్లలకు ఇవి బాగా నచ్చుతాయి. ఉప్మా తినని పిల్లలకు ఇలా బోండాలు చేసి పెడితే తినేస్తారు. ఆలూ బోండాలాగే ఉప్మా బోండాలు కూడా చాలా రుచిగా వస్తాయి.

**కావాల్సిన పదార్థాలు**
**వండిన ఉప్మా - రెండు కప్పులు**
**బియ్యప్పిండి - రెండు స్పూన్లు**
**కారం - అర టీస్పూను**
**వాము - అర టీస్పూను**
**బేకింగ్ సోడా - పావు టీస్పూను**
**శెనగపిండి - ఒక కప్పు**
**నీళ్లు - తగినన్ని**
**ఉప్పు - రుచికి సరిపడా**
**నూనె - వేయిండానికి సరిపడా**
**కొత్తిమీర తరుగు - రెండు స్పూన్లు**

తయారీ ఇలా

1. ఉప్మా మీకు నచ్చిన విధంగా వండుకోవాలి. చల్లారాక వాటిని ఉండలుగా చుట్టుకోవాలి.
2. ఇప్పుడు ఒక గిన్నెలో శెనగపిండి, బేకింగ్ సోడా, బియ్యప్పిండి, వాము, కారం, ఉప్పు వేసుకుని బాగా కలపాలి.
3. కొంచెం కొంచెం నీళ్ల కలుపుకుని ఉండలు కట్టకుండా కలపాలి. బోండాలు వేసుకోవడానికి వీలుగా చిక్కగా కలుపుకోవాలి.
4. కొత్తిమీర తరుగు కూడా వేసి బాగా కలపాలి.
5. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి.
6. నూనె వేడెక్కాక రుబ్బులో ముంచుకున్న ఉప్మా ఉండల్ని తీసి నూనెలో వేసి వేయించాలి.
7. ఇవి వేడిగా ఉన్నప్పుడు తింటే మంచి రుచిగా ఉంటాయి.

ఉప్మా అనే పదం ఉప్పు, మావు అనే రెండు తమిళ పదాల నుంచి పుట్టింది. అదే తెలుగు ఉప్మాగా మారింది. ఉప్మాను కొంతమంది బొంబాయి రవ్వతో చేస్తే, మరికొందరు గోధుమ నూకతో చేస్తారు. ఉప్మా తినడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. ఇది తినడం వల్ల చాలా త్వరగా జీర్ణం కాదు. పొట్ట నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఉప్మా మంచి ఎంపిక.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్ధ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com